వాగ్దానం

ఒకానొకప్పుడు మహా బలపరాక్రమవంతుడైన రాజు సువిశాలమైన, సుసంపన్నమైన ఒక దేశాన్ని పరిపాలించాడు. తన దేశంలోని ఏ ఒక్కడు ఆకటి బాధతో అలమటించరాదని, బీదప్రజానీకపు అవసరాలను తీర్చేదననీ ఆ మహారాజు ప్రకటించడంచేత అతని కొలువులోనివారందరు అతనిని ప్రేమించేవారు. అతని న్యాయవర్తనను, విజ్ఞాన వివేకములను ప్రస్తుతించేవారు.

అయితే మహారాజ కుమారుడు తండ్రికి పూర్తిగా విరుద్ధవర్తి. వట్టి సోమరి. రాజపాలనే ఆ కాంక్ష లేదు. ఇలావుండగా ఒకరోజున ఒక జ్యోతిష్కుడు రాకుమారుడు జనకునితో "మీకు స్వప్నములలో దైవ సహాయం లభిస్తుంది" అని చెప్పాడు. "ఆహా! ఎంతటి అదృష్టవంతుణ్ణి! ఇక ఎవరి సలహాలు పొందడానికీ పాట్లు పడనక్కర్లేదు" అనుకున్నాడు రాకుమారుడు జనకుడు.

చాలాకాలం గడిచిపోయింది. ఒకనాటి రాత్రి జనకునికి ఒక వింత కల వచ్చింది. ప్రతిరాత్రీ ఆ కల కస్తూనే వచ్చింది. 'ఒక మహానదికి ఆవల ప్రక్క సుదూరంలో ఒక భాగ్యవంతమైన రాజ్యముందనీ, ఆ దేశపు రాజు ఒక సుందర భవనమును స్ఫటికంతో కట్టించాడనీ, అందులో అపురూప లావణ్యవతియైన రాకుమార్తె నివసిస్తున్నదనీ, భోగభాగ్యాలతో తులతూగుతున్నదనీ, ఆ భవనం చేరడం చాలా కష్టమనీ, ఎందరెందరో రాకుమారులు ఆ నదిని దాటలేక, ఆ భవనం చేరలేక మరణించారనీ, తెగువతో తనను చేరువారికోసం ఆమె వేచివున్నదనీ ఆ కల సారాంశము.

"ఈ కల ఉద్దేశం ఏమైవుంటుంది?" అనుకున్నాడు రాజకుమారుడు. అదే విషయమై నిరంతరం ఆలోచించసాగాడు.

తన ప్రియసుతుడు భ్రాంతిలో పడ్డాడని ఈ సంగతిని విన్న రాజు కలతచెందాడు. రాకుమారుడు జనకునకు వచ్చిన స్వప్నోద్దేశమును వివరించవలసిందిగా జ్యోతిష్కుడు అభ్యర్థించబడినాడు. రాజ్యములోని వేదాంతులందరు యువరాజు ఈ వ్యవహారమునంతను మరచిపోయేటందుకు ఏ ఏ గ్రహములను ఏఏవిధముగా పూజించవలెనో నిర్ణయించేందుకు సమావేశమైనారు. చివరకు అందరి ప్రయత్నాలు విఫలమైనాయి. యువరాజునకుమాత్రం శాంతి లేకుండా పోయింది.

ఒకరోజున యువరాజు ఏకాంతముగా ఇలవేల్పుమందిరమునకు వెళ్ళి సాష్టాంగదండప్రణామ మొనర్చాడు. "జనకా! నీవు కల గనినట్లే అక్కడొక సుందర భవనముంది.

శ్రీ. రామచంద్రరావు

అందులో అందాలుచిందు రాకుమార్తె కూడా ఉంది. ఆమెను వివాహం చేసికోవలెనని నువ్వు కోరే పక్షంలో నీకు సాధ్యమే!" అను మాటలు వినిపించాయి.

యువరాజు ఆశ్చర్యంతో "దయామయీ! నే నెలా ఆ కన్యను వివాహం చేసికోగలనో దయచేసి చెప్పు" అని అర్థించాడు.

ఆ మహానదికి సుదూరంలో వున్న సుందరభవనంలో నివసిస్తూన్న రాకుమారి నిలీమా అభేద్యమైన ఆ జలప్రవాహాన్ని అధిగమించి వెళ్లువానిని వివాహం చేసుకుంటుంది. నీవు ప్రశాంతచిత్తుడవై ఉండు. నా దూత ఒకడు నీకు సర్వవిధాల సహాయం చేస్తాడు" అని ఆ వాణి తిరిగి చెప్పింది.

ఒకనాటి సాయంత్రం రాకుమారుడు జనకుడు పురవీధులగుండా వెళుతుండగా ఒక నిర్జన ప్రదేశంలో చినిగిన గుడ్డపేలికలతో ఉన్న ముష్టివాడు అతనిని వెంబడించాడు. కొంతదూరం అలా పోయి ఆ ముష్టివాడు "యువరాజా! విను. సుందర భవనానికి చేసే నీ ప్రయాణంలో సర్వసహాయం నీకు లభిస్తుంది. అయితే నువ్వు బీదప్రజలను ప్రేమిస్తాననీ, వారి వాంఛలను నెరవేరుస్తాననీ వాగ్దానం చెయ్యాలి" అన్నాడు.

యువరాజు ఈ మాటలను విని సంభ్రమాశ్చర్యాలతో "బీదప్రజా

నీకొన్ని నే నెన్నడూ మరువను. కాని నా స్వప్నలోకాలకు నా ప్రయాణం ఎప్పుడు ఏ విధంగా సాగుతుందో దయచేసి త్వరగా చెప్పు" అని వేడుకున్నాడు.

"రేపు" అంటూ ముష్టివాడు అంతర్ధానమైపోయాడు.

జనకుడు హుటాహుటీగా రాజప్రాసాదమ్మును చేరి, తండ్రిని సందర్శించి రాజ్యంలోని కొన్ని ప్రదేశాలను తిలకించి వచ్చుటకు అనుజ్ఞ నివ్వవలసిందిగా కోరాడు.

"అలానే వెళ్ళిరా నాయనా!" అంటూ ఎన్ని ఏనుగలు, ఎంతమంది దాన దాసీజనము కావాలి? అని ప్రశ్నించాడు రాజు.

"నాన్నగారూ! నేను ఒంటరిగానే ప్రయాణించాలి" అన్నాడు జనకుడు. హృదయభారంతో కృంగిపోయి రాజు తన కుమారుడు ఒంటరిగా దేశాటన చెయ్యడానికి అనుమతించాడు.

యువరాజు జనకుడు ప్రయాణమై కొన్ని మైళ్లు నడిచి నడిచి ఒక కీకారణ్యం ప్రవేశించాడు. ఆ అరణ్యం అతనికి కలలో కనబడిన దానివలెనే వుంది. "ఇప్పుడు ఏ మార్గాన వెళ్లాలి నేను?" అని తనలో తాను ప్రశ్నించుకున్నాడు.

ఇంతలో చినిగిన గుడ్డపేలికలతో ముష్టివాడు ప్రత్యక్షమై "ఓయీ! సప్నలోకాలకు ప్రయాణించే నిన్ను చూసినందుకు నాకు చాలా సంతోషంగా వుంది. పరాక్రమవంతుడా! ఇదిగో నీకు ఎగిరివెళ్లే అశ్వాన్నీ, గుడ్లగూబ భాషను అర్థం చేసుకునే శక్తినీ ప్రసాదిస్తాన్నాను. గుడ్లగూబ తెలివైన పక్షి. దాని మాటలను జాగ్రత్తగా విని ఆవిధంగా చెయ్యి" అని చెప్తూనే ఆ ముష్టివాడు అదృశ్యుడైనాడు.

యువరాజు రెక్కల గుర్రాన్ని అధిష్ఠించాడు. ఆ వెంటనే అది వాయువేగంతో రివ్వున అంతరిక్షాన ఎగర నారంభించింది. అడవులను, లోయలను దాటి ఆ మహానదిని కూడా దాటివేసింది. "ఆహా! ఏమి దేశం! నిజంగా ఇది దేవతలదేశమే" అనుకున్నాడు జనకుడు తనలో. ఆ దేశాన్ని చూస్తూవుంటే అతను కలలో గాంచిన దృశ్యాలన్నీ స్ఫురణకు వచ్చాయి. ఇంతలో స్ఫటిక నిర్మితమైన సుందరభవనం కనబడగానే అతనిహృదయం ఆనందంతో ఉప్పొంగిపోయింది.

రాజప్రాసాదం ముందు గుర్రం ఆగింది. యువరాజు జనకుడు అశ్వమును దిగి తన రాకను మహారాజుకు తెలుపవలసిందని ద్వారపాలకులను కోరాడు. వెంటనే అతనికి ప్రవేశమివ్వబడింది. ఆతర్వాత రాకుమార్తె నిలీమా ఎదుటకు యువరాజు కొనిపోబడ్డాడు.

"యువరాజా! జనకా! మీరు అభేద్యమైన మహానదిని దాటిరాగలిగారు. మా బిడ్డ మిమ్ములను పరిణయమాడగలదు" అని ప్రకటించాడు రాజు.

చాలా తక్కువ వ్యవధిలోనే వివాహ సంబారములన్నీ సమకూర్చబడినవి. రాజ్యమంతటా ఆనందోత్సవం వెల్లివిరియగా రాకుమారి నిలీమాకు యువరాజు జనకునకు వివాహమహోత్సవం వైభవోపేతంగా జరిగింది.

కొన్ని మాసాలు ఆ నూతన దంపతులు స్ఫటిక మందిరంలో గడిపిన తరువాత ఒకరోజున తన ప్రియసఖిని చేరి "మా దేశం నిన్ను తీసుకొని వెడతాను. అయితే అక్కడ స్ఫటికమందిరాలు లేవు. కాని నిన్ను చూసి మా జననీ జనకులు మహానంద సంభరితులవుతారు. నీకు సౌఖ్యప్రదంగా ఉండే ఏర్పాట్లన్నీ చేస్తారు" అన్నాడు యువరాజు. రాకుమారి నిలీమా అందుకు ఆమోదించింది. ఆమె తండ్రి వారి ప్రయాణానికి తగు ఏర్పాట్లు చేయించాడు.

సాయంత్రమయేసరికి ఒక అరణ్యం వెలుపల పరివారమంతా ఆగిపోయింది. ఆ రాత్రికి అక్కడే ఉండిపో నిశ్చయించుకొన్నారు. రాజదంపతులు ఒక గుడారంలో నిద్రిస్తుండగా అర్ధరాత్రి సమయాన గుడ్లగూబ అరుపులకు యువరాజు మేల్కొంచాడు. బయటకు వెళ్ళి ఆ పక్షి మాటలను ఆలకించాడు. "రాజా! నీ సుఖశాంతులకోసం నీ దేశప్రజలలో ఏ ఒక్కరినీ ఆకటిచిచ్చుకు ఆహుతి కానివ్వకు" ఈ మాటల అర్థం ఏమిటో అతనికి తెలియలేదు. తన దేశప్రజలు సుఖంగా, హాయిగా వున్నారని అతని విశ్వాసం

ఆ మరునాడు నూతన వధువును వెంట నిడుకుని జనకుడు తన దేశం ప్రవేశించాడు. మహారాజు ఘనస్వాగతమిచ్చి దేశమంతా వైభవంగా వేడుకలు జరిపించవలసిందని ఆజ్ఞాపించాడు.

రాకుమారి నీలిమాకు ఈ నూతన జీవితం సంతృప్తికరంగా లేదు. ఆమెకిచ్చిన భవనం స్ఫటిక నిర్మితం కాదు. రాజ దంపతులు, యువరాజు ఆమె సౌఖ్యంకోసం ఎన్నో ఏర్పాట్లు చేశారు. కాని తనకు స్ఫటికనిర్మితభవనం నిర్మించవలసిందిగా ఆమె పట్టుబట్టింది.

“అలాగైతే సరే!” అని రాజు అతివేగంగా ఒక భవనం నిర్మింపబడాలని ఆదేశించాడు. కాని యింతలో ఆయన పరమపదించాడు. రాజ్యభారమంతా యువరాజు భుజస్కంధాలపై పడింది. యువరాజు తన కాలాన్నంతటినీ భవన నిర్మాణంలో వినియోగించేందుకు మంత్రులకు రాజ్యపాలనను అప్పగించాడు.

ఎట్టకేలకు భవననిర్మాణం ముగిసింది. ఒక సుముహూర్తాన వస్తువాహనాదులతో భార్యను తీసికొని రాజు జనకుడు గృహప్రవేశమైనాడు. ఉద్యానవనం నిండా పూలతీగలు, లతలు, మొక్కలు పెంచబడినవి. ఆ వనము దేవతల వాసస్థలమా అన్నట్లున్నది. నూతన ప్రభువు జనకుడు, సుఖాభిలాషియై ఉజ్జ్వలభవిష్యత్తుకు ఎదురుచూస్తూ వున్నాడు.

ఆ మొదటి రాత్రే అతని నిద్ర చెడు కలవలన భంగమైనది. తన ప్రియసఖి శిలారూపమును పొందినట్లు కలగన్నాడు జనకుడు. “ఈ స్వప్నోద్దేశం ఏమై వుంటుంది ?” అనుకున్నాడు తనలో. గతంలో వలెనే ఈ కల కూడా యథార్థమవుతుందేమోననే భయం అతనిని ఆవహించింది. వెంటనే వెనుదిరిగి చూశాడు. తన భార్య సుఖంగా నిద్రపోతున్నట్లు కనిపించింది. కాని ఉచ్ఛ్వాస నిశ్వాసముల జాడ కానరాలేదు. ఆమె నుదురును తాకగా మంచువలె చల్లగా వుంది. ఆమె పెదవులను స్పృశించాడు. భయభ్రాంతుడైనాడు. ఆమెలో బ్రతికుండిన ఛాయలు లేవు.

“ఇంతటి క్రూరశిక్షను అనుభవించడానికి నేనేమి పాపం చేశాను” అని అరిచాడు ఉద్వేగంతో జనకుడు.

మంత్రులు రావించబడినారు.

గుణపాఠం

★

వి. కె. దాసరి

వివేకానందు డొకసారి
కాశీపట్నం చూద్దామని
కలకత్తాలో రైలెక్కాడు.
అత నెక్కిన రైలుపెట్టెలో
ఉన్నై రెండంటే రెండు బల్లలు
ఆ పెట్టెలోనే ఉన్నా డొక
ఆంగ్లేయుడు.
ఒక బల్లమీద తన
పెట్టె పెట్టుకొని
మరో బల్లమీద
తను పడుకున్నాడు.
మన వివేకానందుడు
ఆంగ్లేయునితో అన్నాడు.
“పెట్టె తీసి పైన పెట్టుకో”మని
ఆంగ్లేయుడు అందుకు—
ఆ పెట్టె తనది కాదన్నాడు.
“పెట్టెగల మనిషి
రైలు దిగి వెళ్ళాడు
స్టేషనుకు ఎందుకో”
అన్నాడు విసురుగా.
రైలు కదిలిం దింతలో
వివేకానందుడు
కదలక
మెదలక
నిల్చున్నాడు.
ప్లాటుఫారం దాటి
ఒక్కొక్క పెట్టె
వచ్చేస్తున్నాయి
యివతలకి—
ఆ పెట్టెగల మనిషి
రైలు ఎక్కలేదు.
ఇది గ్రహించాడు
వివేకానందుడు
ఆ పెట్టెను బైటకి
విసరివేసి
బల్లమీద
కూర్చున్నాడు
ఆంగ్లేయుడు
ఖంగారుపడ్డాడు.
“అదేమిటి! ఆ
పెట్టె పారేశావేం?”
అన్నాడు.
“పాపం! ఆ పెట్టె
గల మనిషి బైట
ఉండిపోయాడు
అవస్థపడతాడని
పెట్టె విసిరేశాను”
అని అన్నాడు
వివేకానందుడు—
ఆంగ్లేయునికి
తగిన గుణ
పాఠం అయిందని
అంద రనుకున్నారు!

★ వాగ్దానం ★

గొప్ప గొప్ప పండితులు విచ్చేసినారు. జ్యోతిష్కులు వచ్చినారు. అందరూ ఈ ఘోరవిపత్తుకు కారణమేమిటో ఒకరితో నొకరు సంప్రదిస్తున్నారు. ఆస్థాన సంగీత విద్వాంసులు తమ సంగీత శ్రావ్యధ్వనికి రాణి మేల్కాంచునని భావించారు. భూతప్రేత పిశాచాదులు ఆవహించిన యెడల పారిపోవునని తలచినారు. పండితులు మంత్రాలు పల్లించారు. గుగ్గిల ధూపం వేశారు. అనేక దీపాలు వెలిగించారు.

కొన్ని వారాలు గడిచినా రాణిలో చలనం కనిపించలేదు. నూతన భవనం - స్ఫటిక నిర్మిత భవనం - పీడ కొట్లాడుతున్నట్లున్నది. ఆకాశం మేఘాచ్ఛాదితమై వుంది. పక్షులు కిలకిలారావం చేయడం లేదు. వృక్షములు ఆకులను రాల్చివేసినవి. పూలమొక్కల మొగ్గలు విప్పారడం లేదు. పరిమళం వెదజల్లడం లేదు.

ఒకనాటి సాయంత్రం విచార గ్రస్తుడై యువరాజు భార్యశయ్యపై కూర్చునిఉండగా గుడ్డ పేలికలతో వున్న ముష్టివాడు దర్శనమిచ్చాడు. "ఇప్పుడేమి కావాలంటాడు?" అనుకున్నాడు జనకుడు తనలో.

"ఓ రాజా! నీ వాగ్దానాన్ని విస్మరించావు!" అనే మాటలు వినిపించాయి.

"ఏం వాగ్దానం?" అని అరిచాడు రాజు. కాని సమాధానం లేదు. ముష్టివాని ఛాయా లేదు. రాజు విచలితుడై [illegible] బయటకు రాగా గుడ్లగూబ అరుపు వినిపించింది.

"చెప్పు! నువ్వు చెప్పు. తెలివైన పక్షీ! నా రాణి బ్రతుకుతుందా" అని దీనంగా అడిగాడు.

"నీ వాగ్దానాన్ని నువ్వు విస్మరించావు రాజా! నీ రాజ్యంలో కరువుకాటకాలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. ఆ ప్రజలే నీ సుఖశాంతులను మానంగా దోచివేశారు" అని చెప్పింది.

వెంటనే రాజు మంత్రులను రావించాడు. ప్రజల పరిస్థితి వినిపించమన్నాడు. మంత్రులు సిగ్గుతో తలలు వంచి చెప్పారు: "రాజా! వందలకొలది ప్రజలు ఆకటిచిచ్చుకు ఆహుతి అయినారు. మహారాజు మరణంతో వారి కష్టాలను తప్పించడానికి మేమేమీ చెయ్యలేకపోతున్నాము."

రాజుకు చప్పున తాను లోగడ చేసిన వాగ్దానం స్ఫురణకు వచ్చింది. వెంటనే ఇలా అన్నాడు "విశ్వాసపాత్రులైన మంత్రులారా! వినండి! అనహాయులు, అభాగ్యులు, దరిద్ర నారాయణులు అయిన నా ప్రజల సేవ నేటినుండి చేయాలని స్థిరపరుచుకొన్నాను. ఇది నా దృఢ సంకల్పం. వారికొరకు ధనాగారంలోని యావత్తూ వినియోగించండి. రాజ్యంలోని కరువురాకసిని తరిమివెయ్యడానికి నేను సంసిద్ధుడనై వున్నానని ప్రకటించండి."

ఆతర్వాత రాజు పురవీధులలోనికి వెళ్ళాడు. వృద్ధులు, పెద్దలు, స్త్రీలు, పిల్లలు, అందరూ బారులు తీరి [illegible] చేశారు. రాజు ప్రజల నుద్దేశించి "పౌరులారా! నేటినుండి నా రాజ్యంలో ఏ ఒక్కరు ఆకటి బాధకు గురికాకుండా నేను తగు జాగ్రత్తతీసుకుంటాను. బీదాసాదా నావద్దకు స్వయంగా వచ్చి తగు సహాయం పొందవచ్చు" అని అభిభాషించాడు.

అక్కడ గుమికూడిన ప్రజలు మహోత్సాహంతో జేజేలు కొట్టారు. ఆనందబాష్పములను రాల్చారు. తన ప్రజల ప్రభుభక్తిని కన్నులార గాంచి రాజు పరమానంద సంభరితుడైనాడు. అతని హృదయం ద్రవించిపోయింది.

అదే రోజు సాయంత్రం ఒక చెట్టు నీడలో రాజు విశ్రమించి ఉండగా చినిగిన గుడ్డపేలికలతో, ముష్టివాడు ప్రత్యక్షమై "రాజా! నీ వాగ్దానమును నెరవేర్చుకున్నావు. ఇక చింతించకు. బీదప్రజల బహుమతులైన ఈ ఎర్రనిపూలు తీసుకు వెళ్ళి నిర్జీవియై పడివున్న నీ ప్రియ సఖ శరీరంపై జల్లు" అని చెప్పి మాయమైపోయాడు. రాజు ఏమో చెప్పబోయాడు. కాని ఆ ముష్టివాడు వినిపించుకోలేదు. కనిపించనే లేదు. అక్కడ ఉన్న ఎర్రపూలు ఏరి రాజు తీసుకువెళ్ళి తన భార్య శిలాదేహంపై చల్లాడు. వెంటనే రాణి త్రుళ్ళిపడి లేచి "రాజా! నేను తిరిగి జీవించాను" అంది.

"నేనూ అంతే" అన్నాడు రాజు ఆనందంతో.

—మూలం: [illegible]

★